www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 29 నవంబర్ 2023
5
చిత్తూరు

విజయవాడ జింఖానా్‌లో మంగళవారం రెండో రోజు జరుగుతున్న మహాధర్నాలో చిత్తూరు జిల్లా నుండి నాయకులు సురేంద్ర, జ్యోతి సుబ్రహ్మణ్యం, ప్రతాప్ పాల్గొన్నారు.

15 నుంచి 'ఆడుదాం ఆంధ్ర'

- క్రీడాపోటీలకు 15 సంవత్సరాలు నిండిన వారు అర్హులు
- 1902 నెంబర్‌కి కాల్ చేసి రిజిష్ట్రేషన్ చేసుకోవచ్చు: కలెక్టర్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షన్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 15 సంవత్సరాల వయస్సు నిండిన యువత పాల్గొనేలా 51రోజులు పాటు క్రీడాపోటీలను నిర్వహించనున్నదని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ తెలిపారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమం నిర్వహణపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తిని నింపేలా, మారుతున్న జీవనశైలిలోని ఒత్తిడిలను దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర ద్వారా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం 2023 డిసెంబర్ 15 నుండి 2024 ఫిబ్రవరి 3వ వరకు నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో క్రీడలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, 15 సంవత్సరాల వయసు నిండి ఆసక్తి కలవారు పోటీలలో పాల్గొనవచ్చునని తెలిపారు. రాష్ట్రస్థాయిలో 3లక్షల పోటీలు జరగనున్నాయని, ఇందులో జిల్లాలో దాదాపు 10వేల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో పాల్గొని గెలిచిన వారికి మండల స్థాయిలో, మండల స్థాయిలో గెలిచిన వారికి జిల్లా స్థాయిలో, జిల్లా స్థాయిలో గెలిచిన వారికి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. పోటీలలో గెలిచిన వారికి నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పోటీలలో పాల్గొనలేని వారి కొరకు యోగా, మారథాన్ వంటివి నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడలలో భాగంగా క్రీడాకారులకు కావలసిన సామగ్రిని ప్రభుత్వం సమకూర్చడం జరుగుతుందని, సచివాలయ పరిధిలో క్రీడాకారులకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉంచడం, ఆట మైదానాలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమానికి సచివాలయ పరిధిలో విలేజ్ లెవెల్ ఆర్గనైజర్‌గా పంచాయతీ సెక్రెటరీలు, మండల స్థాయిలో ఎంపిడిఓలు, నియోజకవర్గంలో ఆర్డిఓలు, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్లు, ఛైర్మన్లుగా వ్యవహరించడం జరుగుతుందని, డీఈఓల సమన్వయంతో క్రీడాకారులకు పోటీలలో నియమ నిబంధనలపై శిక్షణ ఇవ్వడానికి, సక్రమంగా నిర్వహించడానికి ఫిజికల్ డైరెక్టర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, శాప్ అధికారులను ఏర్పాటు చేయడం, డిపిఓల ద్వారా డిఎల్‌డిఓలను సమన్వయం చేసుకుని ఆట మైదానాలను ఎంపిక చేసుకోవడం, వైద్యశాఖ ద్వారా ప్రథమ చికిత్సకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. 'ఆడుదాం ఆంధ్ర' కొరకు రిజిస్ట్రేషన్ ప్రారంభమైందని, వెబ్సైట్ ద్వారా, 1902 నెంబర్‌కి కాల్‌చేసి రిజిష్ట్రేషన్ చేసుకోవచ్చునని, ఆఖరు తేది 2023 డిసెంబర్ 10వ తేదీ అని తెలిపారు. ఒక క్రీడాకారుడు గరిష్టంగా2 క్రీడలకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని తెలిపారు. ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో ఈకార్యక్రమం నిర్వహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటీర్లు క్రీడలలో పాల్గొనేందుకు అవకాశం కల్పించడం లేదని తెలిపారు. పోటీలు నిర్వహించే సమయంలో క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోటీలు నిరహించే సమయంలో ప్రజలు సంయమనం పాటించాలని కోరారు.

సేంద్రియ వ్యవసాయ పద్ధతులు భేష్..

- రైతులను ప్రశంసించిన బృంద సభ్యులు
- ప్రకృతి వ్యవసాయం సాగు పద్ధతులపై అంతర్జాతీయ బృందం పర్యటన పూర్తి

రెండోరోజు పర్యటన అంతర్జాతీయ శాస్త్రవేత్తల బృందం

ప్రజాశక్తి- చిత్తూరు, రామకుప్పం:

నేల తల్లిని కాపాడుకొంటూ మన వారసులకు సారవంతమైన భూమిని అందిద్దామని ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ సిఈఓ రామారావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పరిశీలించడానికి చిత్తూరు జిల్లాలో ఈ నెల 27, 28 తేదీలలో రెండు రోజుల పాటు పర్యటించేందుకు జిల్లా వచ్చిన అంతర్జాతీయ బృందం పర్యటనలో భాగంగా రెండవ రోజు మంగళవారం పెనుమూరు మండలం చార్వగానిపల్లి, రామకుప్పం మండలం అంకిరెడ్డిపల్లిలో వ్యవసాయ క్షేత్రాల సందర్శించింది. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ సిఈఓ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, మన రాష్ట్రంలో దాదాపు 3 లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తున్నారన్నారు. మన నేలతల్లిని కాపాడుకోవడానికి, భావితరాలకు మంచి ఆరోగ్యకరమైన ఆహారం అందించడానికి ప్రకతి వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించాలన్నారు. ప్రకతి వ్యవసాయం ద్వారా పండించిన ఆహారాన్ని తీసుకోవడం వలన పూర్తి ఆరోగ్యవంతులుగా ఉండగలమన్నారు. ప్రతి వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని, టిటిడి, ఫలదా, అమూల్ సంస్థలు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను కొనడానికి ముందుకొస్తున్నాయని అన్నారు, రైతులు ఆర్థికంగా అభివద్ధి చెందవచ్చునన్నారు. ఈపర్యటనలో భాగంగా అంతర్జాతీయ బృందం చార్వగానిపల్లిలో మునెమ్మ, అంకిరెడ్డిపల్లిలో వెంకట రమణల ప్రకృతి వ్యవసాయ పంటలను పరిశీలించిందని, రైతు పండిస్తున్న వైవిధ్యాభరితమైన పంట విధానాన్ని చూసి హర్షం వ్యక్తం చేశారని, ఏటిఎం పద్ధతిలో (ఎని టైమ్‌మనీ) తాత్కాలిక ధన అనవసరాల కోసం ఏ రోజుకారోజు దుంపలు, ఆకుకూరలు, కాయగూరలు తీసుకెళ్ళి అమ్మిసొమ్ము చేసుకునే పరిస్థితి ఉన్నదని, ప్రధాన పంటలు మామిడి వంటి పంటలో దాదాపు అంతర పంటగా 29 రకాల కూరగాయలు, ఆకు కూరలు పండించడం ద్వారా ఒక ఎకరాకు రెండు నుండి మూడు లక్షలు, ఫిష్ పాండ్ ద్వారా దాదాపు 4 లక్షల వరకు ఆదాయం పొందే విధానంను మెండైన ఆర్థిక సముపార్జన విధానాలను బంద సభ్యులు గమనించి, ఈ విధానాలను, జ్ఞాపకాలను తమ దేశాలకు తీసుకువెళతామని బృందసభ్యులు తెలిపారన్నారు. ప్రపంచంలో అగ్రగామి సంస్థగా నిలిచిన ఆర్‌ఓఎస్ఎస్ సంస్థ ద్వారా మన రాష్ట్రంలో అవలంభిస్తున్న ప్రకతి వ్యవసాయ పద్ధతులను సిఆర్‌పిలు, సిబ్బంది మన దేశంలోని ఇతర రాష్ట్రాలకు వెళ్ళి నేర్పడం జరుగుతున్నదని, దీనితో పాటు శ్రీలంక, ఇండోనేషియా, రుఆండా, కెన్యా దేశాలకు కూడా వెళ్ళి నేర్పడం జరుగుతుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం రైతుకు లాభసాటిగా, సమాజానికి మేలు కలిగించేదిగా ఉందని తెలిపారు. జిల్లాలో పర్యటించిన బృందంలో విందాయ్ దిమోనియో, మారియా క్లాడియా క్రిప్టాన్, షాలిని రామిరెజ్, మాన్యువల్ నర్గస్, మారియా కరోలినా, వాటిజ్ రోజాస్, అలెజాండ్రా, అలెజాండ్రా వరగాస్ మాడ్రిడ్, కెవిన్ ఒన్యాంగో, సుదర్శన్ మలైయప్పన్, గోపాల్ కుమార్, సిల్వియా వ్యానిరా, తొరై జిగ్వేనా, మార్సెలాబెల్ట్రాన్, సిమోన్ సైగర్ రివాస్, అర్వెన్సెలీ, రాక్సా సోక్, అరిలియా మాంజెల్లా ఎన్జీవా, ఆరిలియా మాంజిల్లా ఎన్జీ వానదియా బెర్గామిని గుల్షన్ బోరాలు ఉంటారు. ఈ పర్యటనలో మోడల్ మండల్ తిమాటిక్ లీడ్ రాము, డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ డిపిఎం జి.వాసు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌తో ఒప్పందం

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు ఒప్పంద పత్రాలు అందిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాల ఆధునికీకరణ, యువతకు మరింత మెరుగైన శిక్షణ కార్యక్రమాల నిర్వహణ కోసం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఒసిఎల్)తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి) నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఎసి) సంయుక్తంగా ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఒసిఎల్) సీజీఎం యోహాన్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యఅభివద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి) నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఎసి) సంయుక్తంగా ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈఒప్పందం ద్వారా 240 కుట్టుమిషన్లను ఐవోసీఎల్ ద్వారా ట్రైనింగ్ అయినటువంటి అన్ ఎంప్లాయిస్‌కు ఫ్రీగా ఇవ్వడం జరుగుతుందని, పైప్‌లైన్‌లు కల గ్రామాలకు ఆర్ఓ యూనిట్లను ఫ్రీగా ఇస్తామని చెప్పడం జరిగిందని, ఫ్యూచర్లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబుల్ కింద ఐఒసిఎల్ కంపెనీ తరపున మరెన్నో ఇలాంటి కార్యక్రమాలు మన చిత్తూరు జిల్లా ప్రజలకు అందిస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాంసబిలిటీ (సిఎస్ఆర్) ఫండ్ కింద రూ.18,65,200 చెక్కును జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. కే.దినేష్ కుమార్, అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎన్ఎసి, ఎగ్జిక్యూటివ్ డైరెక్ట్ ఆఫ్ ఎపిఎస్ఎస్‌డిసి ఆర్.బాలమురుగన్ సీనియర్ ఆపరేషన్స్ మేనేజర్, సిహెచ్.రఘువంశి, ఆపరేషనల్ మేనేజర్, ఎన్.శ్యాంమోహన్, ఆర్ఎస్‌డిఓ, ఆఫ్ ఎపిఎస్ఎస్‌డిసి, ఎం.గుణశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రాధాన్యతా భవనాలు పూర్తిచేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, గహ నిర్మాణాలను డిసెంబర్ 31వ లోపు పూర్తి చేసే విధంగా అంచనాలు రూపొందించాలని, పోలింగ్ స్టేషన్లపరిధిలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు సెక్టోరియల్ అధికారులు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ అన్నారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎంపీడీఓలు, గహనిర్మాణశాఖ పంచాయతీరాజ్ ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్‌సెంటర్ నిర్మాణాలు వేగవంతం చేసి డిసెంబర్ నెల లోపల పూర్తి చేసే విధంగా ప్రణాళికను ఎంపీడీవోలు పంచాయతీరాజ్ ఇంజనీర్లు కలసి తయారు చేయాలన్నారు. గహ నిర్మాణాలకు సంబంధించి డిసెంబర్ 31వ తేదీ లోపల పూర్తి చేసే విధంగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని వారాంతపు లక్ష్యాలను సిద్ధం చేసుకుని పూర్తి చేయాలని ఎంపీడీవోలు, గహ నిర్మాణశాఖ అధికారులు చూడాలన్నారు. ప్రతి 10 నుంచి 15 పోలింగ్ కేంద్రాలకు సెక్టోరియల్ అధికారులను నియమించడం జరిగిందని, ఎన్నికల కమిషన్ సూచించిన మేరకు పోలింగ్ కేంద్రంలో కావాల్సిన మౌలికసదుపాయాల గురించి పంచాయతీరాజ్ ఇంజనీర్లతో అంచనాలను డిసెంబర్ 10 లోగా రూపొందించాలన్నారు. 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమానికి సంబంధించి ఈవోపీఆర్డీలు, సచివాలయ సిబ్బంది, ఎంపీడీవోలు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈ పంచాయతీరాజ్ చంద్రశేఖర రెడ్డి, ఈఈ పంచాయతీరాజ్ చంద్రశేఖర్ రెడ్డిలు సంబంధింత అధికారులు పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్ పై సస్పెన్షన్ వేటు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక సంస్థలో సీనియర్ అసిస్టెంట్, ఎఫ్ 1గా విధులు నిర్వహిస్తున్న డి.ప్రకాష్‌ను సస్పెండ్ చేస్తూ నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజారోగ్య విభాగం శాఖలో కార్మికురాలు వసంత మతి చెందడంతో ఆమె కుమారుడు హేమంత్ కుటుంబ పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కుటుంబ పెన్షన్ దరఖాస్తును సకాలంలో పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. పారిశుద్ధ్య కార్మికులు, ఉద్యోగులకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కరించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని అనేక ఫిర్యాదులు రావడంతో సంబంధిత ఎఫ్1 క్లర్క్ డి.ప్రకాష్‌ను సస్పెండ్ చేస్తూ కమిషనర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యే వరకు ఈ1 క్లర్క్ ఎం.సురేష్ కుమార్‌కు ఎఫ్ 1 బాధ్యతలు అప్పగించారు. ఉద్యోగ విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వరాదని, సకాలంలో పనులు పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.

సమసమాజ స్థాపనకు కులగణన తప్పనిసరి: ఎంపి రెడ్డెప్ప

బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికే
రాష్ట్ర కులగణన ప్రాంతీయ అవగాహనా సదస్సు: కలెక్టర్

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో: తొమ్మిది దశాబ్దాల కాలం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం కులగణన చేపట్టడం పేదవారి అభ్యున్నతికి దోహదం చేస్తుందని ప్రాంతీయ సదస్సుకు అధ్యక్షత వహించిన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణన -2023 ఆవశ్యకత పై తిరుపతి, యస్‌పియస్ఆర్ నెల్లూరు, చిత్తూరు, వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాల ప్రాంతీయ సదస్సును మంగళవారం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో నిర్వహించగా ప్రజాప్రతినిధులు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తొమ్మిది దశాబ్దాలుగా కుల గణన జరగలేదని, మనదేశంలో 1872లో తొలిసారిగా జన గణన ప్రారంభమైందన్నారు. 1931లో కుల గణనతో కూడిన జన గణన జరిగిందని, తరువాత కాలంలో ఎస్సీ, ఎస్టీ కులాల మినహా మిగిలిన వారిని జనరల్ కేటగిరీ కింద లెక్కిస్తూ వస్తున్నారని అన్నారు. ఆ తరువాత చేపట్టిన జనాభా గణనలో గత గణనలు ఆధారంగా పరిశీలనలోకి తీసుకొని వందశాతం మేరకు పెరుగుతూ వచ్చేదని అన్నారు. అలాకాకుండా శాస్త్రీయంగా వాస్తవంగా ఉన్న కులాల వారి జనాభాను గుర్తించడానికి మన ప్రభుత్వం కులగణనకు శ్రీకారం చుట్టిందని అన్నారు. 1931లో మన దేశ జనాభా 30 కోట్లు కాగా నేడు 140కోట్లుగా ఉందని, కులాల వారి జనాభా లెక్కించడం వలన ప్రస్తుత కులాల వారీగా వారి సామాజిక, విద్య, ఆర్థిక పురోగతి తెలుసుకోవడం వారి కోసం సముచిత విధాన నిర్ణయాలు చేపట్టడానికి, ప్రభుత్వ పథకాలు రూపకల్పనకు ఉపయోగపడనున్నది. సదస్సుకు హాజరైన ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు ప్రజలు తమ సందేశాలను ఇవ్వాలని రాతపూర్వకంగా ఇచ్చిన వినతులను కూడా పరిగణంలోకి తీసుకొని నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నామని వివరించారు. ఆంధ్ర రాష్ట్ర శాసనసభ 2021లో సాధారణ జనాభా గణన 2021తోపాటు కులగణన చేపట్టాలని తీర్మానం ఆమోదించిందని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా పంపడం జరిగిందని గుర్తుచేశారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు రెడ్డప్ప మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అంతరాలు తొలగాలని నిర్ణయించిన మేరకు నేడు నేను ఈ పదవిని వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో చేపట్టానని అన్నారు. బడుగు బలహీన వర్గాలలో ఉన్న అంతరాలు తొలగిపోవాలని, నేడు ఈ కులగణన చేపట్టడం సమసమాజ స్థాపనకు దోహదపడుతుందని సహకరించాలని అన్నారు. రాష్ట్ర శాసనమండలి సభ్యులు సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాలకు ఆత్మగౌరవం కల్పించిన వ్యక్తిని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వము చేపట్టని విధంగా రాష్ట్రంలో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రాజకీయ ఆర్థిక సమానత్వం కల్పించారని అన్నారు. కులగణన వల్ల ప్రయోజనం ఉంటుందని మన పక్క రాష్ట్రం తమిళనాడులో 1980లో జరిపారని అప్పటి లెక్కల ప్రకారం బీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ శాతం ఆ రాష్ట్రం పెంచిందని, దీనివల్ల సమానత్వం సాధించగలుగుతామని అన్నారు. తిరుపతి నగర మేయర్ శిరీష మాట్లాడుతూ సమాజంలో అంతరాలు తొలగాలంటే తప్పనిసరి కులగణన అవసరమని ఎన్నో సర్వే సంస్థలు చెబుతున్నాయని అన్నారు. కులగణన కచ్చితమైన డేటా ఉంటేనే ఆర్థికంగా రాజకీయంగా రాబోవు తరాలకు ఉపయోగపడుతుందని అన్నారు. చిత్తూరు నగర మేయర్ అముద మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అందువల్లే ఎంతో మంది బడుగు బలహీన వర్గాల మహిళలకు పెద్దపీట వేసి పదవులు కట్టబెట్టారని అందులో నేను ఒకరిని మా కులాల వారు నాకు కట్టబెట్టిన ఈ పదవికి రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారని అన్నారు. కులగణన అనివార్యమని, శాస్త్రీయ గణాంకాలు అవసరమని సమసమాజానికి ఉపయోగమని తప్పనిసరి చేపట్టాలని అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సర్వే అధికారులకు మంచి శిక్షణ ఉండాలని సూచించారు. ఈ సదస్సులో వివిధ జిల్లాల నుండి కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు లక్ష్మయ్య, పుల్లయ్య, సురేంద్రనాథ్, కుమార్ రాజా, శాంతి, బాబు, ముస్లిం పెద్దలు, శ్రీరాములు, వేమ నారాయణ, తమ అభిప్రాయాలను, కులాల జీవన విధానం వేదికపై తెలియజేశారు. ఈసదస్సులో తిరుపతి కుల గణన అధికారి జిల్లా జెసి డికె.బాలాజీ, విసి భారతి, కాపు కార్పొరేషన్ చైర్మన్ శేషగిరి, ఎండి కష్ణమూర్తి, చిత్తూరు డిఆర్ఓ రాజశేఖర్, చిత్తూరు జిల్లా కులగణన అధికారి జెడ్పిసిఓ ప్రభాకర్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు డైరెక్టర్లు అధికారులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధికి సహకరించండి : ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరంలో ప్రధాన రహదారుల వెడల్పు, అభివద్ధి పనుల కోసం సహకరించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. నగరంలోని ఐదు ప్రధాన రహదారుల విస్తరణ, అభివద్ధి పనులను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై సంబంధిత భవన యజమానులు, పట్టణ అభివద్ధి కమిటీ సభ్యులతో మంగళవారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో ఎమ్మెస్సార్ సర్కిల్ నుంచి వెంకుశ కల్యాణ మండపం వరకు, ఎమ్మెస్సార్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు, ఎమ్మెస్సార్ సర్కిల్ నుండి గుడియాత్తం రోడ్డు వరకు, గాంధీ రోడ్డు నుండి ఎఫ్సిఐ గోడౌన్ వరకు, పాత కోర్టు డౌన్ నుంచి మురకంబట్టు హైవే వరకు రహదారులను వెడల్పు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నగర అభివద్ధి, భావితరాల భవిష్యత్తు కోసం భవన యజమానులు మంచి మనసుతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నగరం చుట్టుపక్కల అన్ని రహదారులు అభివద్ధి చెందుతున్నాయని, ఇదే తరుణంలో నగరంలోని రోడ్ల విస్తరణ జరిగితే నగరం అన్ని రకాలుగా అభివద్ధి సాధిస్తుందన్నారు. ప్రధాన రహదారులను 80అడుగుల వెడల్పుతో అభివద్ధి చేయడానికి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. రహదారుల విస్తరణలో భూములు కోల్పోయే వారికి ప్రభుత్వం నుండి అందే టీడీఆర్ బాండ్లకు అదనంగా నగరపాలక సంస్థ తరఫున మరింత సాయం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. న్యాయపరమైన ఇబ్బందులను ఏవిధంగా అధిగమించాలని అంశంపై అందరూ కలిసి కూర్చొని మాట్లాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే అంశంపై భవన యజమానుల నుంచి సలహాలు సూచనలు స్వీకరించారు. 80అడుగుల రోడ్డు విస్తరణకు సంబంధించి యజమానులు, నగర అభివద్ధి కమిటీ సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. కమిటీ అందించే సూచనలు సలహాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో మేయర్ ఎస్.అముద, కమిషనర్ డాక్టర్ జె.అరుణ, డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, నగర పాలక లీగల్ అడ్వైజర్ లోకనాథరెడ్డి, ఎంఎస్సీ నవీన్ కుమార్, సహాయ కమిషనర్ గోవర్ధన్, ఏసిపీ రామకష్ణుడు నగరపాలక అధికారులు, పట్టణ అభివద్ధి కమిటీ సభ్యులు, భవన యజమానులు పాల్గొన్నారు.

ఎండియూ వాహనాల ద్వారా ఇంటింటికీ రేషన్ పంపిణీ

సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ఎండియూ (మొబైల్ డిస్పెన్సివ్ యూనిట్స్) వాహనాల ద్వారా ఇంటింటికీ రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదని ఈకార్యక్రమాన్ని జిల్లాలో పగడ్బందీగా ఇంటికే రేషన్ పంపిణీ జరగాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ వద్ద గల సమావేశపు మందిరము నందు ఎండియూ వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ పంపిణీ పై డిఎస్ఓ శంకరన్, డీఎం సివిల్ సప్లైస్ మోహన్ బాబులతో కలసి ఎండియూ ఆపరేటర్లతో సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా డోర్ డెలివరీ చేయని వాహన ఆపరేటర్ల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎండియూ వాహనదారులు రేషన్ పంపిణీకి ప్రతి క్లస్టర్ నందు 10 నుండి 12 చోట్ల గుర్తించిన పాయింట్‌లో డిసెంబర్ నుండి పంపిణీ చేయాలని తెలిపారు. డబుల్ బయోమెట్రిక్ కారణంగా నాలుగు నెలల నుండి రేషన్ పంపిణీలో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని మరియు వారు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా జెసి దష్టికి తీసుకొనిరాగా ఈ విషయాలపై పౌరసరఫరాల శాఖ కమిషనర్ గారికి తెలిపి సమస్యల పరిష్కారానికి కషి చేస్తామని తెలిపారు.

ఏనుగుల దాడితో పంట నష్టం

ధ్వంసమైన అరటి పంట

ప్రజాశక్తి- బంగారుపాళ్యం : మండలంలోని రాళ్లవంక గ్రామంలో సోమవారం రాత్రి ఏనుగులు వరి పంటలపై దాడి చేశారు. ఈ దాడిలో రైలులు వేలు మందడి, రమేష్, మొగలప్పలకు చెందిన కోత దశలో ఉన్న వరి పంటను తిని, తొక్కి నాశనం చేశాయని అప్పులు చేసి పండించిన పంట చేతికందే సమయంలో పూర్తిగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పంట పొలాలకు సమీపంలోని మామిడి, అరటి చెట్లను విరిచి ధ్వంసం చేశాయని వాపోయారు. ఇకనైనా అటవీశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని వెంగంవారిపల్లి పంచాయతీ పరిధిలోని కడతట్లపల్లి గ్రామానికి చెందిన రైతు వరలక్ష్మికి చెందిన మూడు ఎకరాల్లోని అరటి పంటను ఏనుగులు దాడిచేసి ధ్వంసం చేశాయి. అదే గ్రామానికి చెందిన రైతు కోదండప్పకు చెందిన రెండు ఎకరాలల్లోని వరి పంటను తిని, తొక్కి నాశనం చేశాయని కోత దశలో పంట పూర్తిగా నష్టపోయామని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. అటవీశాఖ అధికారులు ఏనుగులు పంటలపై దాడి చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని, పంట నష్టాన్ని ప్రభుత్వం అందించాలని కోరారు.

తిరుమలలో రద్దీ సాధారణం

ప్రజాశక్తి- తిరుమల: తిరుమలలో భక్తులు రద్దీ సాధారణంగా ఉంది. శ్రీవారి దర్శనానికి 9 కంపార్టుమెంట్‌లలో వేచియుండగా దర్శనానికి 4 గంటల సమయం పడుతుంది. మంగళవారం సాయంత్రం వరకు హుండీ లెక్కింపులో 3.5కోట్లు భక్తులు కానుకలను సమర్పించారు.

విజిలెన్స్ అదుపులో దళారీ

ప్రజాశక్తి- తిరుమల: ఓ వ్యక్తి నకిలీ గుర్తింపు కార్డులతో 70 తిరుమల శ్రీవారి సుప్రభాత సేవ టికెట్లు నమోదు చేశాడు. నిందితుడిని గుంటూరుకు చెందిన రసూల్‌గా టిటిడి విజిలెన్స్ అధికారులు గుర్తించారు. విజిలెన్స్ అధికారుల ఫిర్యాదుతో తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. టిటిడి వెబ్‌సైట్‌లో సాంకేతిక లోపమే కారణమని అధికారులు భావిస్తున్నారు.

డిసెంబర్ నెలలో విశేష ఉత్సవాలు

ప్రజాశక్తి- తిరుమల: డిసెంబర్ నెలలో తిరుమల కొండపై విశేష ఉత్సవాలు జరగనున్నాయి. ఉత్సవ వివరాలను టిటిడి ప్రకటించింది. తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు నెలలో జరుగనున్న విశేష ఉత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి. 3న పార్వేట మండపంలో కార్తీక వనభోజన ఉత్సవం, 8న సర్వ ఏకాదశి, 12న అధ్యయనోత్సవాలు ప్రారంభం, 17న ధనుర్మాసం ప్రారంభం, 22న తిరుమల శ్రీవారి సన్నిధిలో చిన్న శాత్తుమొర, 23న వైకుంఠ ఏకాదశి, శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం ప్రారంభం. స్వర్ణరథోత్సవం, 24న వైకుంఠ ద్వాదశి నాడు శ్రీవారి చక్రస్నానం, శ్రీస్వామి పుష్కరిణితీర్థ ముక్కోటి, 28న శ్రీవారి ఆలయంలో ప్రణయకలహ మహోత్సవం.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మాజ్యోతి రావు పూలే అని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ అన్నారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారన్నారు. మంగళవారం జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా జిల్లా సచివాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ పద్మనాభం, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ ప్రసన్న, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

చిత్తూరుఅర్బన్: వెనుకబడిన వర్గాల అభ్యునతికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం చిత్తూరులో పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ బుల్లెట్ సురేష్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు జ్ఞానజగదీష్, టౌన్ బ్యాంకు ఛైర్మన్ రాంగణేష్ పలువురు నేతలు పాల్గొన్నారు.

వికోట: పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక అంబేద్కర్ కూడలిలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి దళిత, బహుజన సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. సమాజ చైతన్యం కోసం పూలే చేసిన సేవలను కొనియాడారు. గుణపతి, సోము, శివరాం, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరుఅర్బన్: మహాత్మా జ్యోతిరావుపూలే 133వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక పీసీఆర్ సర్కిల్ వద్ద టీడీపీ నాయకులు, జీజెఎం ఛారిటబుల్ ట్రస్టీ చెన్నకేశవులు నాయుడు ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి నివాళులర్పించారు. నాయకులు కోదండయాదవ్, మాజీ మేయర్ సుగ్రీ పాల్గొన్నారు. ఆ తరువాత సంజయ్‌నగర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీల్లోని 100మంది విద్యార్థులకు జీజెఎం ఛారిటబుల్ ట్రస్టీ చెన్నకేశవులు నాయుడు స్టీల్ వాటర్ బాటిళ్లను అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యువరాజులు నాయుడు, నాయకులు గౌస్‌బాషా, మౌలిక, గౌస్ బకాష్, మధన పాల్గొన్నారు.

చిత్తూరు: విద్యార్థులకు స్టీల్ బాటిల్స్ పంపిణీ చేస్తున్న గురజాల చెన్నకేశవులునాయుడు

చిత్తూరుఅర్బన్: పూలే వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ నాయకులు జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీరామ్‌లోచన్, లోకేష్, యుగంధర్, వెంకటేష్, రమేష్, అంజలి, శిరీష, శ్రీధర్, ధీరజ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

పెద్దపంజాణీ: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రెడ్డెప్ప ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు నాయకులు అమర్నాథ్ రెడ్డి, రమేష్ కార్యాలయ సిబ్బంది నాగరాజు, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపంజాణీలో

ఎంపీ మిథున్‌రెడ్డిని కలిసిన మిద్దింటి కిషోర్

ప్రజాశక్తి-చౌడేపల్లి: చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గాల వైసిపి యువజన అధ్యక్షులు, కబడ్డీ కార్యనిర్వహణ కమిటీ సభ్యులు మిద్దింటి కిషోర్ మంగళవారం రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతి ఎంపీ నివాసంలో కలిసి జ్ఞాపికను అందజేశారు. చౌడేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-17 బాలబాలికల కబడ్డీ పోటీలు విజయవంతంగా నిర్వహించినందుకు ఎంపీ మిద్దింటి కిషోర్‌ని అభినందించారు. క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు సాకారం అందించిన పిల్లారి ఏజెన్సీస్ అధినేత పిల్లారి జీవన్ ప్రకాష్, జిల్లా ప్రైవేటు పీఈటీ కార్యదర్శి లీలాకుమార్, చౌడేపల్లి సర్పంచ్ శ్రీరామ్ భరత్, వరుణ్‌లను అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు ఎంపీ మిథున్‌రెడ్డిని దుశ్శాలువలతో సత్కరించారు. ఎంపీని కలిసిన వారిలో రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు రామచంద్రయ్య, మాజీ ఎంపీపీ శ్రీరాంరెడ్డి, ప్రకాష్, మహేష్, రాములు ఉన్నారు.

వృక్షాలు కూల్చివేత.. చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాశక్తి-గంగవరం: భారీ వృక్షాలు కూల్చేస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని గండ్రాజుపల్లి పంచాయతీ సరమట్లపల్లి గ్రామం వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా అక్కడి స్థానికులు భారీ చింత వృక్షాన్ని కూల్చేశారు. ఇలా అనేక చోట్ల వృక్షాలు కూల్చేస్తున్న అధికారులు కన్నెత్తి చూడకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి..

ప్రజాశక్తి-వికోట: గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఎంపీపీ యువరాజ్ అన్నారు. మంగళవారం మండలంలోని ముదరందొడ్డి పంచాయతీ సుద్దులకుప్పంలో సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ గత 20ఏళ్ల నాటి నుంచి అధ్వాన స్థితిలో ఉన్న రోడ్డుకు పరిష్కారం చూపినట్లు వివరించారు. ఎమ్మెల్యే వెంకటేగౌడ చొరవతో అభివృద్ధి పనులు వేగవంతంగా చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మణరెడ్డి, భూపతియాదవ్, ప్రభాకర్‌రెడ్డి, నారాయణస్వామి, దామోదర్, బాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

పైపులైనుకు మరమ్మతులు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని కందూరులో నీటి సమస్యకు పరిష్కారం చూపారు. ఇటీవల చేపట్టిన ప్రధాన రహదారి విస్తరణలో గ్రామానికి వస్తున్న తాగునీటి పైపులైను పగిలి పోయింది. దీంతో ప్రజలకు నీటి ఇబ్బందుకు తలెత్తాయి. మంగళవారం సర్పంచ్ బాషామసూద్, పంచాయతీ కార్యదర్శి జయ శంకర్ పైపులైన్‌లకు మరమత్తులు చేయించారు. మెకానిక్ బాషా, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-వెదురుకుప్పం:

ప్రతి పౌరుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ జయంత్‌కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ కోమలి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అన్నపూర్ణశారద, కంప్యూటర్ ఆపరేటర్ హరిరాం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి..

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:

క్రైస్తవులు, ముస్లింలు న్యాయపరమైన హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని క్రిస్టియన్, ముస్లింల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. స్థానిక జీవ ఆరాధన మందిరంలో క్రిస్టియన్, ముస్లింల ఐక్య ఆత్మీయ సమ్మేళనం జరిగింది. సందర్భంగా పాస్టర్ సుందర్ రాజు మాట్లాడుతూ పేదరిక నిర్మూలన, నామినేట్ పోస్టుల, ఈద్గాలు, స్మశాన వాటికల సాధన కోసం గల్లి నుండి ఢిల్లీ వరకు ఈ పోరాట పటిమ కొనసాగించాలని సూచించారు.

నాకు తెలియకుండానే భూ పంపిణీ: ఎంపీపీ

ప్రజాశక్తి -వెంకటగిరి :

తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలో మూడు మండలాలకు సంబంధించి ఎంపీపీకి తెలియప రచకుండా భూ పంపిణీ ప్రోగ్రాం జరిగిందంటూ కలెక్టర్ కి మంగళవారం అర్జీ ఇచ్చారు. పరిషత్ అధ్యక్షురాలు తంబిరెడ్డి తనిజా రెడ్డి ప్రజల చేత ఎన్నికైన ఎంపీపీగా ఉన్న ప్రభుత్వ పేదలకు పంపిణీ చేస్తున్న భూ పంపిణీ ప్రోగ్రాం మండల రెవెన్యూ అధికారి తనకు తెలపకుండా అసైన్మెంట్ పట్టాలు ఇవ్వడం బాధాకరమని మండల ప్రజలకు తాను తెలియజేయాల్సిన బాధ్యత తనపై ఉందని అయితే గత కొంతకాలంగా జగనన్న ప్రభుత్వంలో కార్యక్రమాలకు అధికా7 రులు అధికార పార్టీలో ఉండి తెలపకపోవడం శోచనీయ మన్నారు. ఈ విషయంపై తిరుపతి జిల్లా కలెక్టర్ దృష్టికి తెలిపినట్లు మీడియాకు ప్రకటన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్‌ఉన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మంగళవారం పట్టణంలోని శివ సర్కిల్ వద్ద చోటుచేసుకుంది. బుచ్చినాయుడుకండ్రిగ మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన మోహన్ (55) మంగళవారం వ్యక్తిగత పనుల నిమిత్తం శ్రీకాళహస్తికి వచ్చాడు. శివా సర్కిల్ వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ఘటనలో మోహన్ కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

అంగన్వాడీల సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మధు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: సీఐటీయూ ఆధ్వర్యంలో డిసెంబర్ 8న చేపట్టబోయే అంగన్వాడీ సమ్మెను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మధు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని అంగన్వాడీలకు సమ్మె కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 48 సంవత్సరాలుగా అంగన్వాడీలు గ్రామాల్లో వివిధ సేవలు అందిస్తున్నారన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం నామమాత్రంగా నిధులు కేటాయించి నిర్వీర్యం చేసేందుకు పనిచేస్తుందని ఆరోపించారు. గడిచిన 9ఏళ్లలో ప్రభుత్వ శాఖలను ప్రైవేటీకరణ చేయడానికి పూనుకొనిందన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా అమలు చేయక అంగన్వాడీ కార్యకర్తలకు ఇవ్వాల్సిన గౌరవ వేతనం రూ.26 వేలు ఇవ్వడం లేదన్నారు. 10 డిమాండ్లతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు.

కరపత్రాలను పంపిణీ చేస్తున్న అంగన్వాడీలు

అంగన్వాడీ కేంద్రాల రూపురేఖలు మారనున్నాయి..

- జిల్లా స్త్రీశిశు సంక్షేమశాఖ అధికారి నాగశైలజ

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి నాగశైలజ

ప్రజాశక్తి కార్వేటినగరం: నాడు-నేడు నిధులతో చేపట్టబోయే అభివృద్ధి పనులతో అంగన్వాడీ కేంద్రాల రూపురేఖలు మారనున్నాయని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి నాగశైలజ అన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అంగన్వాడీ భవనాల మహర్దశకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు చెప్పారు. అందులో భాగంగా నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. అంగన్వాడీ వర్కర్లు, విద్యార్థుల తల్లులతో కమిటీ ఏర్పాటు చేసి బ్యాంకు ఖాతాలు తెరిపించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం వెంకటరమణారెడ్డి, ఎస్ఎస్ఏ ఈఈ మధుసూదన్‌రావు, సీడీపీవో పద్మసునంద, ఎంఈవోలు విజయకుమార్, మనోజ్ కుమార్, ఉమామహేశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం: మాజీ మంత్రి

కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి

ప్రజాశక్తి-గంగవరం: టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని కలగటూరు పంచాయతీ అరసనపల్లి, కలగటూరు, తాళ్లపల్లి, తమ్మిరెడ్డి పల్లిలో మంగళవారం ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అరసనపల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజావ్యతిరేక విధానాలతో ప్రభుత్వం రాష్ట్రాని అదోగతిపాలు చేసిందన్నారు. వ్యవస్థలను నిర్వీర్యం చేశారని అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు సోమశేఖర్‌గౌడ్, ప్రతాప్‌కుమార్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, ప్రసాద్‌నాయుడు, హరి, రామ్మోహన నాయుడు, యుగంధర్, రాజేంద్రరెడ్డి, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరు: బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలంటే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని జిల్లా టీడీపీ యాదవ సాధికార కమిటీ మహిళా అధ్యక్షురాలు గాయత్రి, మాజీ మండల టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మురళి, బూత్ కన్వీనర్‌లు నరని ం హుల ంనాయుడు, శంకర్‌లు అన్నారు. మం డలంలోని పిల్లారికుప్పం, దాసరపల్లి, తాటి మాకులకండ్రిగ గ్రామాల్లో 'బాబు షూరిటీ భవి ష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు హరి పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడండి

- జెడ్పి ఛైర్మన్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-వికోట: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జెడ్పి ఛైర్మన్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేస్తూ.. సచివాలయంలో తప్పనిసరిగా మూమెంట్ రిజిస్టర్ పాటించాలన్నారు. ప్రజా సేవలో సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలన్నారు. గృహనిర్మాణాలు త్వరితన పూర్తి చేయడానికి లబ్ధిదారులకు సహకరించాలని సూచించారు. ఆ తరువాత ఖాజీపేట జెడ్పి ఉర్దూ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. విద్యాబోధన, మధ్యాహ్న భోజన పథకం అమలు, మౌలిక సదుపాయల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన విద్యాప్రమాణాలతో బోధించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.



మేనకూరు సెజ్‌లో స్థానికులకు 80 శాతం ఉద్యోగాలు

-వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి

ప్రజాశక్తి-నాయుడుపేట: మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి సహకారంతో ఏర్పడిన మేనకూరు సెజ్ లోని పరిశ్రమల్లో 80 శాతం మంది స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కలిగాయని వైసిపి రాష్ట్ర కార్యదర్శి కట్ట సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులోత మాట్లాడుతూ మేనకూరు అభివృద్ధి,ప్రజాసేవ ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. మేనకూరు సెజ్ లోని పరిశ్రమల్లో సూళ్లూరుపేట,వెంకటగిరి,గూడూరు, శ్రీకాళహస్తి నియోజకవర్గాల్లోని వివిధ గ్రామాలకు చెందిన వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కలిగాయన్నారు.గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తాను అప్పట్లో ఉన్నత ఉద్యోగ అవకాశాలు ఉన్నప్పటికీ మేనకూరు ప్రాంత ప్రజలకు సేవ చేయాలన్న ధ్యేయంతో తన తండ్రి రామచంద్రారెడ్డి బాటలో నడుస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. తన 48 ఏళ్ల రాజకీయ జీవితంలో పలువురు ముఖ్యమంత్రులతో కలిసి పనిచేశానని అన్నారు. నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి సహకారంతో తిమ్మాజి కండ్రిగ కాజ్ వే ఏర్పాటు చేశామన్నారు. దీంతో ఈ ప్రాంత ప్రయాణం సౌకర్యం మెరుగుపడిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కృషితో మేనకూరులో సెజ్ ఏర్పాటు చేయడం కోసం ప్రధాన భూమిక పోషించినట్లు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ ప్రాంత ప్రజలు సుమారు 5, 600 ఎకరాల భూమిని ఇచ్చారన్నారు. ఈ ప్రాంత రైతుల ఆదరాభిమానాలు మరువలేనన్నారు. ఎడారిని తలపించే బీడు భూములకు రూ 2.25 లక్షలు రైతులకు ఇప్పించి ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు తన వంతు కృషి చేయడం సంతోషంగా ఉందన్నారు. మేనకూరు సెజ్ లో అంతర్జాతీయ స్థాయి పరిశ్రమలు ఏర్పాటు కావడంతో మేనకోరకు అంతర్జాతీయ గుర్తింపు వచ్చింది అన్నారు. రాజకీయ పదవులు శాశ్వతం కాదని ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న నాయకుడు స్థిరస్థాయిగా గుర్తుండిపోతారని అన్నారు. నిబద్ధతతో,విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ వైసిపి ప్రతిష్టను పెంచి, రానున్న ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేస్తానని తెలిపారు.

యాజమాన్య పద్ధతులు పాటిస్తే నాణ్యమైన దిగుబడులు

- ఉద్యానవన శాస్త్రవేత్త శ్రీనివాసులు రెడ్డి

ప్రజాశక్తి-చిత్తూరు: మామిడి పంట సాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని ఉద్యానవన శాస్త్రవేత్త శ్రీనివాసులురెడ్డి అన్నారు. మంగళవారం చిత్తూరు మ్యాంగో భవన్‌లో మామిడిలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యల గురించి రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ మామిలో పూత దశ అతి ప్రధానమైందని, అందులో తెగుళ్ల రావడం జరుగుతుందని తేనే, మంచు పురుగు, కాండంతొలుచు పురుగు, తామర పురుగు, పండు ఈగ వ్యాధులు ఎక్కుంగా ఆశిస్తు న్నాయన్నారు. వాటికి సరైన సమయంలో సూచనలు పాటిస్తే వ్యాధులు పోగొట్టే అవకాశం ఉంటుందన్నారు. రైతులు మామిడి తోటల్లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై పూర్తి అవగాహన కల్పిస్తే నాణ్యమైన దిగుబడులు సాధ్యమవుతాయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఉద్యానశాఖ అధికారి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన మామిడి దిగుబడులు వచ్చినప్పుడే అధిక ధరలు లభించే అవకాశం ఉందన్నారు. కాయలకు సంబంధించి కవర్లు కావల్సిన రైతులు ఆర్‌బీకే కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించాలన్నారు. జిల్లాలో ప్రధాన పంటగా 27 మండలాలలో మామిడిని రైతులు సాగు చేస్తున్నారని సుమారు 7 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉన్నందున నాణ్యత చాలా ప్రధానమైనదని అందుకోసం చేపట్టాల్సిన చర్యలు గురించి ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త రెడ్డి రాము అన్నారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళికృష్ణ పలు సూచనలు చేశారు.

సంక్షేమ ఫలాలను ప్రజలకు తెలియజెప్పండి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: గృహసారథులు ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పాలకూర రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చికూరుపల్లి సచివాలయంలో ఎపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, నాయకులు జయదేవరెడ్డి, మొగల్‌రెడ్డి, కమల్‌నాథ్‌రెడ్డి, భరత్‌రెడ్డి, కిషోర్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్వేటినగరం: పేదలు ఆర్థికంగా ఎదగాలంటే సిఎం వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు అన్నారు. మంగళవారం మండలంలోని సీడీ కండ్రిగ సచివాలయంలో సర్పంచ్ మంగమ్మ ఆధ్వర్యంలో ఎపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో నాయకులు గోపి, సర్పంచ్ గోవిందమ్మ, పురంధర్, లోకనాథరెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందస్వామి, కుప్పారెడ్డి, రాజారాం, లక్ష్మీపతిరెడ్డి, ఎంపీడీవో మోహన్‌మురళి, ఈవోఆర్డి లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురం: ఎస్ఆర్‌పురం సచివాలయంలో సర్పంచ్ వరదమ్మ, ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో మంగళవారం ఎపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జనార్ధన్, కాలప్ప, మహేష్, బాబు, గుండుమణి, ప్రమీలమ్మ, ఆనంద్ పాల్గొన్నారు.

డ్రైనేజీలను శుభ్రంగా ఉంచాలి

- చిత్తూరు కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వర్షాల నేపథ్యంలో నగరంలోని డ్రైనేజీలు, కల్వర్టర్లు, లోతట్టు ప్రాంతాల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని నగర కమిషనర్ డాక్టర్ జె,అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కమిషనర్ నగరంలో పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. ఎమ్మెస్సార్ సర్కిల్ వద్దనున్న మేజర్ డ్రైన్‌ను తనిఖీ చేశారు. కాలువలో నీటిప్రవాహానికి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాలన్నారు. అనంతరం కట్టమంచి మార్కెట్ యార్డ్ వద్ద కల్వర్టర్ వద్ద మురుగునీటి ప్రవాహాన్ని పరిశీలించారు. లిల్లీ వంతెన వద్ద పరిస్థితిని సమీ క్షించారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కల్వర్టర్ల వద్ద వ్యర్థా లు చిక్కుకోకుండా ఇనుప మెస్ ఏర్పాటు చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాలు, వర్షాల సమయంలో నీరు పొంగే ప్రాంతాల్లో నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి పారిశుద్ధ్య పనులు నిర్వహించే సమయంలో కార్మికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, చేతికి గ్లౌజులు, ఆప్రాన్, మాస్క్, ఐడి కార్డు కచ్చితంగా వినియోగించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యపరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షిం చాలని, పారిశుద్ధ్య కార్మికులు ప్రతిఒక్కరి ఆరోగ్య పరిస్థితిని రిజిస్టర్లలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అవ సరమైన సమయంలో మెరుగైన వైద్యం అందించడానికి చ ర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ వివరించారు. కార్యక్ర మంలో ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, నరసింహ, లోకనాథం, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

లగేజీ వాహనం బోల్తా

- ముగ్గురికి స్వల్పగాయాలు

ప్రజాశక్తి-సోమల:

మండలంలోని ఇరికిపెంట పంచాయతీ బంగ్లా సమీపంలోని మలుపు వద్ద మంగళవారం లగేజీ వాహనం బోల్తా పడిన ఘటనలో ముగ్గురు గాయాలపాలైయ్యారు. మలుపు వద్ద అదుపు తప్పడంతోనే ప్రమాదం చోటుచేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఘటనలో ముగ్గురికి స్వల్ప గాయాలు కాగా వాహనం ముందు చక్రాలు విడిపోయాయి. స్థానికులు గాయపడ్డవారిని ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.

మద్యం విక్రేత అరెస్ట్

ప్రజాశక్తి-బంగారుపాళ్యం:

అక్రమంగా కర్నాటక మద్యం విక్రయిస్తున్న యువకుడిని అరెస్టు చేసినట్లు చిత్తూరు రూరల్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ మో హ న్‌బాబుర, ఇంటెలిజెన్స్ ఎస్ఐ పృథ్వీ తెలిపారు. వారు మాట్లాడుతూ అందిన ముందస్తు సమాచారంతో మండలంలోని గుంతూరు డంపింగ్ యార్డ్ వద్ద సం చిలో 480కర్నాటక మద్యం అమ్ముత్తున్న తిరుమలేష్‌ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతన్ని విచారించగా సుకుమార్ అనే వ్యక్తి మద్యం సర ఫరా చేస్తు న్నట్లు సమాచారం ఇవ్వడంతో ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టబుల్ కృష్ణయ్యగౌడ్, కానిస్టబుల్ కిరణ్‌కు మార్, వెంకటేష్, మమత, గాయత్రి, చంద్రకళ, రేఖ, దినకర్ పాల్గొన్నారు.

13 సంవత్సరాల తర్వాత భూ పంపిణీ : నేదురుమల్లి

ప్రజాశక్తి -వెంకటగిరి :

13 సంవత్సరాల తర్వాత భూ పంపిణీ పేదలను హక్కుదారులకు చేరుస్తూ పట్టాలిస్తున్న ఘనత ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి, నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డిదే అని మంగళవారం ఎస్ఎల్ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన భూ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్‌మెంటు బోర్డ్ ఛైర్మన్, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాం కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో వెంకటగిరి రూరల్, డక్కిలి, బాలాయపల్లి మండలాల్లోని నిరుపేద గ్రామీణ ప్రాంత ప్రజలు గతంలో వారు సాగు చేసుకుంటున్న పేదలు సాగు భూములకు హక్కు కల్పిస్తూ 2వేల మందికి భూ పట్టాలు పంపిణీ చేశారు. ఇప్పుడు ఇచ్చే పట్టాలు పాస్ పుస్తకాలు పేద రైతులకే ఉంటాయని వాటి ద్వారా ప్రభుత్వ నుండి వచ్చే రాయితీలను పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్డిఓ కిరణ్ కుమార్, మూడు మండలాల తహశీల్దారులు పద్మావతి, రమేష్, బాలాజీ లు, డక్కిలి ఎంపీడీవో ప్రసన్న లక్ష్మి, దక్కిలి ఎంపీపీ గోన్ రాజశేఖర్, మూడు మండలాల ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

DRAVIDIAN UNIVERSITY
SRINIVASAVANAM KUPPAM - 517 426.
"e- Procurement Tender Notice"
DU/ Tender NIT Nos 04 & 05 / DU / Engg /2023 - 2024
Dated. 18.11.2023 & 24.11.2023
1. Tenders are invited from authorized firms/ Dealers for Purchase of Equipments from RUSA funds like Desktop computers, Scanners and Printers at an approximate estimated cost of Rs. 36.00 Lakhs
2. Tenders are invited from the reputed Software Companies for implementation of the Automation of Online Examination process work for regular UG / PG / Programs. Further details can be seen at e-procurement market place at https://www.apeprocurement.gov.in
REGISTRAR